**పత్రికా ప్రకటన** తేది.05-02-2017.

# నగరంలో పలు చోట్ల 10 మంది ఆకతాయిలను అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు.

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందాలలో కానిస్టేబుల్ స్థాయినుండి ఎస్.ఐ.స్థాయి వరకు ఉంటారు. ఈ బృందాలలో మహిళా పోలీసులతో పాటు పోలీసులు కూడా ఉంటారు. విజయవాడ నగరంలో 50 మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం మరియు నగరంలో సుమారు 64 సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించడం. ఈ ప్రదేశాలలో మహిళా రక్షక్ బృందాలు మహిళలపై ఈవ్‌టీజింగ్ మరియు ఏ ఇతర ఇబ్బంది కరమైన పరిస్థితులకు లోను చేసినా వెంటనే వారిని అదుపులోకి తీసుకోని వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్న విషయం విధితమే.

మహిళా రక్షక్ బృందాలు ఈ రోజు ది.04.02.2017న వివిధ ప్రాంతాలలో మహిళలను ఈవ్‌టీజింగ్ చేస్తున్న 10 మంది యువకులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిలో 5 మంది మైనర్లు కాగా మిగిలిన వారు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు మరియు ఒక వ్యక్తి 42 సం॥లు వయస్సు కలిగిన వారు. వీరిలో ఏడుగురు విద్యార్థులు కాగా మిగిలిన వారు ప్రవేట్ ఉద్యోగాలు చేసుకునేవారు. వీరిలో కొందరు బైకులపై తిరుగుతూ రోడ్లమీద వెళుతున్న మహిళలను ఆసభ్య పధజాలంతో వారిని ఇబ్బందులకు గురిచేయడం. కొందరు బస్టాప్‌లలో, సినిమాహాల్లలో, రైల్వేస్టేషన్ సమీపంలో నిలబడిన మహిళను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరందరికి వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఆ తరువాత వారిని ఈవ్ టీజింగ్ క్రింద కోర్టుకు పెట్టడం జరుగుతుంది. రెండో సారి పట్టుబడితే వారిపై నిర్భయ చట్టం క్రింద కేసులు కట్టడం జరుగుతుంది. అప్పటికి వారు అలవాట్లు మానక మహిళలను ఇబ్బంది పెడితే వారిపై సస్పెక్ట్ షీట్ లేదా రౌడీషీట్ తెరవడం జరుగుతుంది.

**ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకున్న ప్రాంతాలు :**

1) గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి అప్సరా సెంటర్ నందు 5 మంది
2) నున్న పోలీస్‌స్టేషన్ పరిధి స్వప్న థియేటర్ నందు ముగ్గురు వ్యక్తులు
3) అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి సింగ్‌నగర్ నందు ఇద్దరు వ్యక్తులు

గత రెండు రోజులలో డయల్ 100కు పలు చోట్ల ఈవ్ టీజింగ్ జరుగుతుందని కొందరు మహిళలు ఫోన్లు చేసి తెలుపుతున్నారు. ఈ విధంగా కూడా వీరిలో కొందర్ని అదుపులోనికి తీసుకున్నాము. అంతే కాకుండా సర్వీస్ బస్సులలో ఈవ్ టీజింగ్ జరుగుతున్నట్లు డయల్ 100కు కాల్స్ వచ్చినాయి. మహిళా రక్షక్ వారు ఆ సర్వీస్ బస్సు చేరుకునేలోపు వారు జారుకున్నారు. ఇక ముందు అటువంటివి జరుగకుండా ఇంకా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

---xx---